మల్కాజిగిరిలో కారు జోరు..

మర్రి రాజశేఖర్‌రెడ్డి గెలుపు ఖాయం ● బీఆర్‌ఎస్‌కు పలు సంఘాల మద్దతు


వెంకటాపురంలో మర్రి రాజశేఖర్‌రెడ్డికి మంగళహారతులు పడుతున్న మహిళలు


గౌతంనగర్‌లో రజక సంఘం సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి

అల్వాల్/గౌతంనగర్: మల్కాజిగిరిలో బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పల్లె లక్ష్మణ్‌రావుగౌడ్ అన్నారు. మంగళవారం అల్వాల్‌లో ఏర్పాటు చేసి గౌడ సంఘం సమావేశంలో మల్కాజిగిరి బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి, గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ రావు, కార్పొరేటర్లు చింతల శాంతి శ్రీనివాస్‌రెడ్డి, సబితకిషోర్, గౌడ సంఘం జిల్లా అధ్యక్షులు నేమూరి శ్రీధర్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ ప్రభుత్వం గౌడ కులస్తుల సంక్షేమానికి ఎనలేని కృషి చేసిందన్నారు. గౌడ సంఘం అభ్యున్నతికి కృషి చేస్తానని మర్రి రాజశేఖర్‌రెడ్డి హామీ ఇచ్చారు. బత్తిని నర్సింహగౌడ్, గొట్టిముక్కల శ్రీనివాస్‌గౌడ్, జ్యోతిగౌడ్, టీఎన్. క్రిష్ణగౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రాజశేఖర్‌గౌడ్, కృష్ణగౌడ్, వీరస్వామిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటాపురంలో..

వెంకటాపురం డివిజన్ పరిధిలోని సుభాష్‌నగర్ తదితర ప్రాంతాల్లో మర్రి రాజశేఖర్‌రెడ్డి స్థానిక కార్పొరేటర్ సబిత కిషోర్‌తో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు.


మర్రి రాజశేఖర్‌రెడ్డి సమక్షంలో పార్టీలో చేరుతున్న బీఎస్పీ నాయకుడు నర్సింగరావు

రజకుల సంక్షేమానికి కృషి

రజకుల సంక్షేమానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. గౌతంనగర్ డివిజన్ గోపాల్ కమ్యూనిటీ హాల్‌లో గౌతంనగర్ డివిజన్ రజకసంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మర్రి రాజశేఖర్‌రెడ్డి, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ పాల్గొన్నారు. రజకుల సంక్షేమానికి తనవంతు కృషి చేస్తామని తెలిపారు. రజకసంఘం నాయకులు పి.సత్యనారాయణ, జే.నగేష్, ఏ.కుమార్, యాదగిరి పాల్గొన్నారు.

గౌతంనగర్‌లో..

గౌతంనగర్ డివిజన్ పరిధిలోని హిల్‌టాప్ కాలనీ, ఇందిరానెహ్రూనగర్, జ్యోతినగర్ తదితర ప్రాంతాల్లో స్థానిక కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్, మల్కాజిగిరి సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి వేర్వేరుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

అందరివాడిని.. అందుబాటులో ఉంటా..

మల్కాజిగిరి: అందరివాడిగా అందుబాటులో ఉంటానని బీఆర్‌ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మల్కాజిగిరి, ఈస్ట్ ఆనంద్‌బాగ్ డివిజన్ల పరిధిలోని కాలనీల్లో జరిగిన ఆత్మీయ సమావేశాల్లో ఆయన పాల్గొన్నారు. మల్కాజిగిరిలో గతంలో ఉన్న ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండకపోవడంతో ప్రజలు ఇబ్బంది పడ్డారన్నారు. ప్రజల కష్టాలు తనకు తెలుసునని, అమ్మ కోరిక మేరకు అరుంధతి ఆస్పత్రి ఏర్పాటు చేసి ఉచిత వైద్యం అందజేస్తున్నామన్నారు. బీఎస్పీ నాయకుడు నర్సింగరావు కార్పొరేటర్ మురుగేష్ ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. మాజీ కార్పొరేటర్లు జగదీష్‌గౌడ్, మంజులగౌడ్ ప్రచారం నిర్వహించారు.


మర్రి రాజశేఖర్‌రెడ్డిని గెలిపించాలని కరపత్రాలు పంపిణీ చేస్తున్న కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్


గోపాల్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న సర్కిల్ ఎన్నికల ఇన్‌చార్జి ఆర్.జితేందర్‌రెడ్డి


బొట్టుపెట్టి.. ఓటు అడుగుతున్న మాజీ కార్పొరేటర్ మంజులగౌడ్

తన్వీ అరోరాకు అవార్డు



ఉప్పల్: జాతీయ భూభౌతిక పరిశోధన సంస్థ(సీఎస్ఐఆర్ – ఎన్‌జీఆర్ఐ) సీనియర్ సైంటిస్టు డా.తన్వీ అరోరాకు ప్రతిష్టాత్మక ఎమినెంట్ సైంటిస్టు అవార్డు లభించింది. ఈ అవార్డును నేషనల్ ఎన్విరాన్‌మెంటల్ సైన్స్ అకాడమి(ఎన్‌ఈఎస్‌ఏ) న్యూఢిల్లీ వారు అందజేయనున్నారు. భూగర్భజల అన్వేషణలో, క్రిటికల్ జోన్ విజ్ఞాన శాస్త్రరంగంలో ఆమె చేసిన కృషికి గుర్తింపుగా ఈ వార్డుకు ఎంపిక చేసినట్లు ఆ సంస్థ మంగళవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొంది. తన్వి అరోరా హైడ్రోజియాలజీ థీమ్‌పై యునెస్కో–ఐజీసీపీ బోర్డు సభ్యురాలుగా ఉన్నట్లు సంస్థ తెలిపింది.

అభివృద్ధి సంక్షేమం కాంగ్రెస్‌తోనే సాధ్యం


పీర్జాదిగూడలో కార్పొరేటర్ తోటకూర అజయ్ యాదవ్, తుంగతుర్తి రవి

మేడిపల్లి: అమూల్యమైన ఓటుతో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపాలని కార్పొరేటర్ అజయ్ యాదవ్ ప్రజలను కోరారు. మంగళవారం పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుద్ధానగర్ సాయిబాబా ఆలయం నుంచి ప్రారంభించి 9, 10 డివిజన్‌లలో గడప గడపకు ప్రచారం నిర్వహించారు. మేడ్చల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వంగేటి ప్రభాకర్‌రెడ్డి, వేముల నాథంగౌడ్, దర్గా సుధాకర్‌రెడ్డి, కవిడ కుమార్, పుట్ట లక్ష్మణ్, రంజిత్‌రెడ్డి, అంజిరెడ్డి, జంగచారి, సుశాంత్, లక్ష్మీ, నవీన్ పాల్గొన్నారు.

మల్లారెడ్డి గెలుపును ఎవరూ ఆపలేరు


పీర్జాదిగూడలో గడప గడపకు ప్రచారంలో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి

మేడిపల్లి: మేడ్చల్ నియోజకవర్గ బీఆర్‌ఎస్ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించడం ఖాయమని పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు. పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మొదటి డివిజన్ పరిధిలోని సుమా రెసిడెన్సీ, అయోధ్యనగర్‌లో మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం గడప గడపకు కార్యక్రమంలో భాగంగా మేడ్చల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి మల్లారెడ్డి విజయం కోసం మేయర్ జక్కా వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రచారం చేశారు.

ఆరు గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు


ప్రచారంలో పోగుల నర్సింహారెడ్డి

బోడుప్పల్: కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టనున్న ఆరు గ్యారంటీలతో పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతుందని బోడుప్పల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోగుల నర్సింహారెడ్డి అన్నారు. బోడుప్పల్ 18వ డివిజన్ పరిధిలోని సరస్వతినగర్, శ్రీలక్ష్మినగర్, శ్రీనగర్, సాయిరాంనగర్ కాలనీలో మంగళవారం గడప గడపకు కార్యక్రమంలో పాల్గొని ప్రచారం నిర్వహించారు. మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తోటకూర వజ్రేష్‌యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.

ఉప్పల్‌లో గెలుపు నాదే..

బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్


రామంతాపూర్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్

రామంతాపూర్: తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఉప్పల్ నియోజకవర్గాన్ని అభివృద్ధికి నమూనాగా తీర్చిదిద్దానని ప్రజల మద్దతు తనకే ఉందని, ఉప్పల్‌లో గెలిచేది నేనేనని, నాకు పోటీలో అర్హత ఉన్న నాయకులు లేరని ఉప్పల్ బీజేపీ అభ్యర్థి ఎన్‌వీఎస్ఎస్ ప్రభాకర్ అన్నారు. మంగళవారం ఓల్డ్ రామంతాపూర్ భరత్‌నగర్, గాంధీనగర్, జనప్రియ కాలనీ, శ్రీరామ కాలనీ, అరవింద్‌నగర్, నేతాజీనగర్, ఇందిరానగర్, ప్రగతినగర్‌లలో ఆయన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావు, సీనియర్ బీజేపీ కార్యకర్తలతో కలిసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప నియోజకవర్గంలో బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే చేసింది ఏమీ లేదన్నారు. కార్యక్రమంలో సీనియర్ బీజేపీ నేతలు బుర్ర రాజేశ్వర్, వల్లభ జగన్ యాదవ్, సతీష్, ఉపేందర్ యాదవ్, సత్యనారాయణ, రేవు నరసింహ, కీర్తి పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్, కాంగ్రెస్‌వి అబద్ధాపు ప్రచారాలు

మల్లాపూర్: బీఆర్‌ఎస్, కాంగ్రెస్ నేతలవి అబద్ధాపు ప్రచారాలేనని బీజేపీ మల్లాపూర్ డివిజన్ ప్రధాన కార్యదర్శి ముత్యంరెడ్డి అన్నారు.

విద్యార్థుల్లో క్రీడాసక్తిని పెంచడమే లక్ష్యం



ఉప్పల్: విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని నింపడం ఎంతో అవసరమని, దీంతో తమ నైపుణ్యంతో గొప్పగా ఎదిగేందుకు అవకాశాలు ఉన్నాయని గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ స్కూల్ ప్రిన్సిపల్ రాధిక అన్నారు. విద్యార్థుల్లో క్రీడా స్ఫూర్తిని పెంచడమే లక్ష్యమన్నారు. ఈ మేరకు పీర్జాదిగూడ గ్లోబల్ ఇండియన్ ఇంటర్నేషనల్ పాఠశాలలో విద్యార్థులకు స్కేటింగ్, కరాటే పోటీలను నిర్వహించారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యతో పాటు క్రీడలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. విజేతలకు బహుమతులను ప్రిన్సిపల్ రాధిక అందించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రభాకర్, విశాలాక్షి, ప్రధానోపాధ్యాయురాలు కల్పన, వివిధ పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కారు గుర్తు.. భావితరాలకు భరోసా

ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


బీఎల్‌ఆర్‌కు మద్దతు తెలిపిన శ్రీనివాసనగర్ కాలనీవాసులు

- ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి
- చర్లపల్లి, మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లలో ప్రచారం
- మద్దతు ప్రకటించిన శ్రీనివాసనగర్ కాలనీవాసులు

ఉప్పల్: కారు గుర్తు భవిష్యత్ తరాలకు భరోసా అని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఉద్యమనేత కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. ఈ మేరకు తమ ప్రచారంలో భాగంగా ఉప్పల్ డివిజన్ సూర్యానగర్ కాలనీ, హనుమ సాయినగర్, వెంకటేశ్వర కాలనీ తదితర ప్రాంతాల్లో మంగళవారం ప్రచారం నిర్వహించారు. అనంతరం ఉప్పల్ సూర్యానగర్ కమ్యూనిటీ హాల్‌లో వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరై వారికి భరోసా కల్పించారు. కాలనీలోని సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలి..

మల్లాపూర్: ఉప్పల్ బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి ఎన్ఎఫ్‌సీ కాలనీవాసులను కోరారు. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని ఎన్ఎఫ్‌సీ కాలనీలో ఇంటింటా ప్రచారం చేసి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఎన్ఎఫ్‌సీ కాలనీ అధ్యక్షురాలు చెవూరి అరుణ, ప్రధాన కార్యదర్శి సాంబశివరావు బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ నేతలు రాపోలు శ్రీనువాస్, వై.మల్లేష్, హైదర్, ప్రకాష్ ఉన్నారు.

బీఆర్‌ఎస్‌లో టీడీపీ అధ్యక్షుడి చేరిక..

నాచారం టీడీపీ అధ్యక్షులు తాడికొండ వీరాంజనేయులు, జయమ్మ, ఆది శ్రీదేవి, పలువురు సీనియర్ సిటిజన్స్ బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి ఉప్పల్ బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. బీఆర్‌ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజెన్ శేఖర్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ నాయకత్వంలోనే అభివృద్ధి

హబ్సిగూడ: హబ్సిగూడకు చెందిన కాంగ్రెస్ నాయకులు మల్లారెడ్డి మంగళవారం బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, బీఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరారు. బీఆర్‌ఎస్ ఉద్యమకారులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అధికారంలోకి వస్తే అంధకారమే..

కుషాయిగూడ: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే తెలంగాణలో అంధకారం నెలకొంటుందని ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారం భాగంగా ఆయన చర్లపల్లి డివిజన్‌లో విస్తృత ప్రచారం నిర్వహించారు. కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు, వాకర్స్, వ్యాపారులు, వాహనదారులను కలుస్తూ కారు గుర్తుకు ఓటు వేసి తనను గెలిపించాలని కోరుతూ ప్రచారం సాగించారు. ఈ సందర్భంగా బీఎల్‌ఆర్ మాట్లాడుతూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న విధానాలను తెలంగాణలో అమలు చేయాలనే కుట్ర చేస్తోందన్నారు. అదే జరిగితే తెలంగాణలో చిమ్మచీకట్లు ఖాయమన్నారు. బీఆర్‌ఎస్ నాయకులు నాగిళ్ల బాల్‌రెడ్డి, సప్పిడి శ్రీనివాస్ రెడ్డి, నేమూరి మహేష్‌గౌడ్ పాల్గొన్నారు.

స్వచ్ఛందంగా మద్దతు

రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై ప్రజలే బీఆర్‌ఎస్‌కు మద్దతు తెలుపుతున్నారని కార్పొరేటర్ బొంతు శ్రీదేవి అన్నారు. చర్లపల్లి డివిజన్ పరిధిలోని ఆఫీసర్స్‌కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ నాయకులు జౌండ్ల సత్తిరెడ్డి, కడియాల బాబు, లక్ష్మీ, నవనీత పాల్గొన్నారు.

శ్రీనివాసనగర్ కాలనీవాసుల మద్దతు..

మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్ పరిధిలోని శ్రీనివాసనగర్ కాలనీవాసులు ఉప్పల్ బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు ప్రకటించారు. స్థానిక కార్పొరేటర్ ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డిల ఆధ్వర్యంలో అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని కలిసి వారి మద్దతు తెలిపారు.

అంధకారంలోకి నెట్టాలని కుట్రలు

కాప్రా: బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మంగళవారం ఏఎస్‌రావునగర్ డివిజన్ పద్మశాలి టౌన్‌షిప్‌లో వాకర్స్ అసోసియేషన్ సభ్యులతో సమావేశమయ్యారు. బీఆర్‌ఎస్ పార్టీకి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు.


ఉప్పల్ డివిజన్ సూర్యానగర్ కాలనీలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


పద్మశాలి టౌన్‌షిప్‌లో మార్నింగ్ వాకర్స్‌తో మాట్లాడుతున్న బండారి లక్ష్మారెడ్డి


చిన్నారితో బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


ఢంకా భజాయిస్తున్న బండారి లక్ష్మారెడ్డి

అందరికీ సముచిత స్థానం కల్పిస్తా

ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి


హెచ్‌బీకాలనీ ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులను కాంగ్రెస్‌లోకి ఆహ్వానిస్తున్న మందముల పరమేశ్వర్‌రెడ్డి

కుషాయిగూడ: తనపై విశ్వాసంతో పార్టీలో చేరుతున్న వారికి పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి అన్నారు. మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌కు చెందిన ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, జనసేన నేతలు మంగళవారం ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో బీఆర్‌ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దించాలన్నారు. గడిచిన తొమ్మిదేళ్లలో అభివృద్ధి మాట అటుంచి కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రం లక్షల కోట్ల రూపాయలకు పడగలెత్తారన్నారు. రాష్ట్రంలో అవినీతి పాలన అంతం కావాలంటే కాంగ్రెస్‌తోనే సాధ్యం అన్నారు.

ఆరు గ్యారంటీలతో పేదల జీవితాల్లో వెలుగులు..

కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో రూపొందించిన ఆరు గ్యారంటీలు పేదల జీవితాల్లో వెలుగులు నింపుతాయని ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితారెడ్డి అన్నారు. మంగళవారం ఆమె మందముల పరమేశ్వర్‌రెడ్డికి మద్దతుగా మీర్‌పేట్–హెచ్‌బీకాలనీ డివిజన్‌లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ చెయ్యి గుర్తుకు ఓటు వేసి పరమేశ్వర్ రెడ్డిని గెలిపించాలని కోరారు.

అయ్యప్ప పడిపూజలో..

ఎన్నికల ప్రచారంలో భాగంగా చర్లపల్లి డివిజన్ నాగార్జుననగర్ కాలనీలో జరిగిన అయ్యప్పస్వామి పడిపూజ మహోత్సవంలో ఉప్పల్ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన పూజల్లో పాల్గొన్న ఆయన చెయ్యి గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని అయ్యప్ప స్వాములను కోరారు.

కాంగ్రెస్ ప్రచారం మరింత ముమ్మరం

కాప్రా: ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి తన ప్రచారాన్ని మరింత ముమ్మరం చేశారు. మంగళవారం కాప్రా, ఏఎస్‌రావునగర్ డివిజన్లలో ప్రచారం నిర్వహించారు. కాప్రా డివిజన్‌లో స్థానిక కార్పొరేటర్ స్వర్ణరాజ్ శివమణితో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రవేశపెట్టే ఆరు గ్యారంటీ పథకాలను వివరించారు. అనంతరం ఏఎస్‌రావునగర్ డివిజన్‌లో నాయీ బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. నాయీ బ్రాహ్మణుల కష్టాలు, బాధలు తనకు తెలుసని అండగా ఉంటానని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం..

మల్లాపూర్: పదేళ్ల బీఆర్‌ఎస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం జరిగిందని, ప్రజలు కాంగ్రెస్ అధికారంలోకి రావాలని కోరుకుంటున్నారని కాంగ్రెస్ నేత బెల్లం శ్రీనివాస్ అన్నారు. బెల్లం శ్రీనివాస్ ఆధ్వర్యంలో మల్లాపూర్, గ్రామకంఠం, ఎస్వీనగర్, భవానీనగర్, బ్రహ్మపురి కాలనీ, ఛండీయానగర్, బ్యాంక్ కాలనీ, సూర్యనగర్ కాలనీలో ప్రచారం చేశారు. కాంగ్రెస్ నేతలు బెల్ల గట్టయ్య, ఉమేష్‌గౌడ్, రాజుగౌడ్, బాలరాజ్‌గౌడ్, కొప్పెర సాయిగౌడ్, మధుసూదన్‌రెడ్డి, ఫసియుద్దీన్, నెమలి అనిల్, పర్వతాలు ప్రభాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర నాయకుల ప్రచారం..

బీజేపీ, ఎంఐఎంలతో బీఆర్‌ఎస్‌కు రాజకీయ ఒప్పందం ఉందని, సెక్యూలరిజం పరిరక్షణకు కృషి చేస్తూ కాంగ్రెస్‌కు ఓటేద్దామని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్.బోస్ పిలుపునిచ్చారు. మందముల పరమేశ్వర్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను కోరారు. సీపీఐ ఉప్పల్ కార్యదర్శి దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శంకర్‌రావు, ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కు.ధర్మేంద్ర, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి సత్యప్రసాద్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ కోసం ఉద్యమ నేతల ప్రచారం

రామంతాపూర్: డివిజన్ పరిధిలోని కేసీఆర్‌నగర్, ఇందిరానగర్, నెహ్రూనగర్ తదితర బస్తీల్లో, కాలనీల్లో మంగళవారం తెలంగాణ మలిదశ ఉద్యమకారులైన గరికె సుధాకర్, మసిముక్కల సైదయ్య యాదవ్ ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు.


హెచ్‌బీకాలనీలో ఓటు అభ్యర్థిస్తున్న ఉప్పల్ కార్పొరేటర్ మందముల రజితారెడ్డి


నాగర్జుననగర్ కాలనీలో అయ్యప్ప పడిపూజలో కాంగ్రెస్ అభ్యర్థి మందముల పరమేశ్వర్‌రెడ్డి


కాప్రా డివిజన్‌లో మందముల పరమేశ్వర్‌రెడ్డి ఇంటింటి ప్రచారం


గోకుల్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీఎస్. బోస్


టీడీపీ అధ్యక్షులు వీరాజాంనేయులను పార్టీలోకి ఆహ్వానిస్తున్న బండారి లక్ష్మారెడ్డి


చర్లపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి


బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న మల్లారెడ్డి


ఇందిరానగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం ప్రచారం నిర్వహిస్తున్న ఉద్యమకారుడు గరికె సుధాకర్


ఏఎస్‌రావునగర్‌లో నాయీ బ్రాహ్మణుల ఆత్మీయ సమావేశంలో పరమేశ్వర్‌రెడ్డి


మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న కాంగ్రెస్, సీపీఐ నేతలు